# రావణి



భమిడిపాటి వెంకటేశ్వర్లు

ఆదివారం మధ్యాహ్నావం టీవీలో సినిమా చూస్తున్నాడు సీతాపతి. అంతలో కాలింగ్ బెల్ మోగింది. ఈ టైములో సినిమా చూస్తుంటే ఈ గోల ఏవిటి" అనుకుంటూ వెళ్ళి తలుపుతీశాడు.

ఎదురుగా ఓ డెబ్భయ్ ఏళ్ళు దాటిన వ్యక్తి. వరు మీరు" అన్నట్లుగా చూశాడు సీతాపతి. పలకు రావచ్చుగా" అన్నాడాయన.

అందమైన ఆదివారం... విశ్రాంతి తీసుకోని ండా టీవీలో సినిమా చూడనివ్వకుండా డిస్టర్బెన్సు అనుకుంటున్నారా" అన్నా న. పట్టించుకోకుండా సీతాపతి వంటింట్లో మంచినీళ్ళు తెచ్చాడు.

"బాధ్యతలు తీరాయి. ఇక మీరిద్దరు... హాయిగా ఉంటున్నారని మీరు చెప్పకపోయినా తెలుస్తోంది. సంభాషణని మధ్యలో ఆపి మంచి నీళ్ళ గ్లాసు అందుకున్నడాయన.

సీతాపతి అన్యమనస్కంగా వింటున్నాడు.

"నా పేరు సుబ్బరామయ్య మీ నాన్నగారితో పాటే రిటైరయ్యాను. మిమ్మల్ని మూడు నాలు గుసార్లు చూశాను." అన్నాడు సుబ్బరామయ్య.

నిర్లిప్తంగా వింటున్నాడు సీతాపతి.

"ఈ మధ్య మీరు నాన్నగారింటికి రావటం లేదనుకుంటాను."

"అవును. రాకూడని పరిస్థితులు ఎదుర య్యాయి. పైగా అది నాన్నగారిల్లు కాదని తెలి పాక, తన ఇంటికి రావద్దని ఆయన కొడుకు అన్నాక నేనెందుకు అటు రావాలి. హాయిగా ఇంట్లో కూర్చుని టీవీలో కాలక్షేపం చేయడమే బాగుంది. పైగా ముప్పయ్ నలభై రూపాయలు మిగులుతున్నాయి. శ్రమ తప్పించి" అన్నాడు సీతాపతి.

రాకూడని పరిస్థితులు ఏవిటో తెలుసుకో వచ్చా? అన్నాడాయన.



మద్యం మానేశానన్నావు మళ్ళీ మొదలె
ట్టినట్టున్నావేమిట్రా? అడిగాడు చంద్ర
స్నేహితుడిని.
నిజమేరా మానాలనుకున్నాను... మానే
శాను... కాని అటుఫ్రెండ్స్ ఇటురిలేటివ్స్
ఎవరు ఎదురుపడినా తాగటంనిజంగానే
మానేశావా! వట్టిదేనా అనసాగారు.దాంతో
చిరాకేసిఎవరూ నమ్మనప్పుడు ఇకమాన
డందేనికని మళ్ళీ మొద లెట్టా.

సీతాపతికి ఆశ్చర్యం వేసింది. నాటి సంఘట
నలు, పరిస్థితుల గురించి తను చెప్పాలను
కున్నా వినేందుకు ఆ తండ్రికి ఆసక్తి లేకపో
యింది.

"ఎందుకు లెండి... మళ్లీ ఆ పాత వ్యవహా
రాలు తవ్వుకుని నేను బాధపడటం నీకిష్టం లేదు.
అప్పుడే ఆ వ్యవహారానికి ఆ వ్యక్తులకు ఫుల్‌స్టాప్
పెట్టేసుకున్నాను. మీరు తెలుసుకుని ప్రయోజ
నం లేదు. మీరు చేసేది. చేయగలిగేది ఏమీ
ఉండదు. అది కాకుండా కొత్త విషయాలు విశేషా
లుంటే చెప్పండి" అన్నాడు సీతాపతి.

సుబ్బరామయ్యకేం చెప్పాలో అర్థం కావటం
లేదు. మీ అమ్మగారు చనిపోయిన విషయం
నాకు తెలియదు. మర్నాడు పనిమనిషి ద్వారా
తెలిసి నాన్నగారిని పలకరించేందుకు వచ్చాను"
అన్నాడాయన.

"అవును, ఆ విషయం నాకూ తెలుసు. నిజా
నికి అమ్మపోయిన విషయం చాలామందికి తెలి
సినా, వచ్చి చూసిన వారు మాత్రం ముగ్గురో,
నలుగురో.. ఇక ఎవరొచ్చి చేసేదేమిటి" విచా
రంగా అన్నాడు సీతాపతి.

"మీరు ఇందాక ఆయన కొడుకు' అన్నారు
ఏదో చెబుతూ.

ఆయన కొడుకు మీకేమవుతాడు. మీరూ అ
డం బాగోలేదు..." మందలిస్తున్నట్టుగ
అన్నాడు సుబ్బరామయ్య.

"సారి... ఆమాట అనడం బాగోలేదు. వి
యం తెలిస్తే అలా అనరు మీరు..." సీతాప
కూడా తీవ్రంగా అన్నాడు.

"అందుకే జరిగిందేమిటి అని అడిగేను... మీకి
ష్టం లేకపోయింది. సుబ్బరామయ్య అన్నాడు.

"రఘురాం ఇలా చేస్తాననుకోలేదు. తల్లి
మాసికానికి తండ్రిని పిలవకపోవడం దారుణం...
మూర్ఖత్వం... పిలవమన్నందుకు మొగుడూ
పెళ్ళాలిద్దరూ నన్ను నోటికొచ్చినట్టు తిట్టారు...
నన్ను గౌరవించకపోయినా, నా మాట వినకపో
యినా ఫరవాలేదు. వాడికన్నా ఇరవై ఏళ్ళు
వయసులో పెద్దయినందుకూ బాధపడను...
తండ్రిని అవమానించడం... అందులోనూ తల్లి
మాసికనాడు ఎవరెవరినో పిలుచుకుని రావ
డం... కావాలని గొడవ చేయడం. నేను ఖర్చు
చేయకుండా కేవలం పెద్దకొడుకుగా వచ్చివెళ్ళి

పోతున్నాననడం ఇవన్నీ నేను భరించలేను.
ఇక్కడికి నెలకోసారి వెళ్ళి వస్తున్నందుకు నాకు
పెట్రోలు ఖర్చుగా ముప్ఫయిరూపాయలు.
తంగం చేయించిన వారికి రెండు వందలు నా
తుల మీదుగా ఇస్తున్నాను. అలా అంటున్న
ప్పుడు సీతాపతి కళ్ళు చెమరించడం స్పష్టంగా
గుర్తించాడు సుబ్బరామయ్య.

"నాన్నగారికీ విషయాలు తెలియవా"
ప్రశ్నించాడాయన.

"ఆయనకు అన్నీ తెలుసు. రఘురాం, రావణి
అంటే పెద్దాయనకు ప్రాణం. వారి పిల్లలు అంటే
మరీ ఇష్టం. రఘురాం ఇంటి పట్టున ఉండడు.
వాడి వ్యవహారాలు వాడివి. వాడి జీవితం వడ్డిం
చిన విస్తరి. ఇక రావణికి అత్తమామలంటే అసలు
ఇష్టం లేదు. ఇంట్లో ఎన్ని గొడవలు జరుగు
తున్నా మనసులోనే ఉంచుకునేది అమ్మ... ఆ
ఇంట్లో అమ్మ అత్తగారిలా ఏనాడూ ప్రవర్తించ
లేదు. కోడలు ఆ పాత్రను పోషించేది. కొన్ని విష
యాలు చెప్పుకుంటే సిగ్గుచేటు..." అంటూ
ఆగాడు సీతాపతి.

"మిమ్మల్ని బాధ పెడుతున్నానేమో..."

"ఫరవాలేదు. నా తండ్రి నిశ్శబ్దంగా ఉన్నా
మీరు అంత దూరం నుంచి వచ్చి తెలుసుకుంటు
న్నారంటే ఓ విధమైన తృప్తిగా ఉంది" అన్నాడు
సీతాపతి.

సుబ్బరామయ్య మనసులో మరో విషయం
ఉంది. అది చెప్పేందుకే వచ్చాడు. ఎలా ప్రారం
భించాలో తోచటం లేదు.

"రఘురాం దృష్టిలో నన్ను తిట్టడం గొప్ప
కావచ్చు. మెడబెట్టి గెంటేయడం నేరం కాకపో
వచ్చు... ఇలా వచ్చావంటే చంపేస్తాను అనడం
తప్పుకాకపోవచ్చు... ఇదంతా మా ఆవిడ
ఎందుకు చేసింది. తెలుసుకున్నాడా" అని అడిగి
నందుకు ఇంత గ్రంథం నడిపాడు వాడు" సీతా
పతికి ఏడుపే తరువాయి.

"రావణి ఏం చేసింది" అడిగాడు సుబ్బరా
మయ్య.

"అత్తగారి చేత అర్థమైన చాకిరీ చేయించేది.
జ్వరం, తలనొప్పి వస్తే పడుకోనిచ్చేది కాదు.
ఇరవై నాలుగ్గంటలూ ఏదో పని చేయించేది.
రావణి మాత్రం ఇంట్లో ఉండేది కాదు. వాకింగూ
అంటూ ఉదయం గంటసేపు తిరిగొచ్చేది.
పిల్లల్ని స్కూలుకి తీసుకెళ్ళాలి అని ఎనిమిది
గంటలకు బయలుదేరి పది గంటలకు దర్శనం
ఇచ్చేది. టిఫిను బాక్సు ఇచ్చేందుకు పదకొండు
గంటలకు బయలుదేరి ఒంటి గంటకు వచ్చేది.
తిరిగి వారిని తీసుకురావాలంటూ రెండున్నరకు
బయలుదేరి నాలుగ్గంటలకు వచ్చేది. అయిదు
గంటలకు పిల్లలను ట్యూషనుకు తీసుకెళ్ళి, తన
షికారు కూడా పూర్తి చేసుకుని ఆరున్నరకు
వచ్చేది. ఏడు గంటలకు పాలు తేవాలంటూ
బయలుదేరి ఎనిమిది గంటలకు ప్రత్యక్షం
అయ్యేది. ఇంత బిజీ టైం షెడ్యూలు ఏ కోడ
లుకూ, స్త్రీకీ ఉండదేమో..." సీతాపతి చెప్పాడు.

"ఇందులో కొన్ని పనులు నాన్నగారు
చేయగా..." అడిగేడాయన.

"ఆయన చేస్తే ఒప్పుకోరు... తనకు బయట
వెళ్ళే అవకాశం ఉండదు కాబట్టి. రా
దృష్టిలో అత్తమామలు పిశాచాలు... తన జీ
నికి, స్వేచ్ఛకు ప్రతిబంధకాలు... ఇదంతా
తెలియదు. ఇంత దూరంలో ఉన్నా
అయినా వాళ్ళింటి విషయాలు నాకు
రం. రఘురాం ఏమీ పట్టించుకోడు. వి
కోడు అని నా దగ్గర అంటారు. చాలాకా
కల్పించుకోలేదు... ఒకటి రెండుసా
చూశాను."

"అప్పుడు రఘురాం ఏమన్నాడు
మయ్య ఆసక్తిగా అడిగాడు.

"ఇది నా కుటుంబ విషయం...
అనవసరం. ఆడవారికి స్వేచ్ఛ
డాలి... నీ సలహాలు, సంప్రదింపు
రం లేదు. ఎవరి జీవితం వానిది

ఇద్దరు బిచ్చగాళ్ళు బజార్లో ఎదురుపడ్డారు.
ఒకరికొకరు కొరకొర చూసుకుంటూ రంకెలేయ
డం మొదలెట్టారు.
నీవల్లే నాకీదుస్థితి పట్టింది.
కాదునీవల్లే .. దారినపోయే మరోబిచ్చగాడు
ఏంటయ్యా అలా అరుచుకుంటున్నారు అడి
గాడు.
ఆరోజెపంచాయతీ తీర్పు విని ఉంటే సరిపోయే
దిఅనవసరంగా కోర్టులకెక్కి ఈస్థితికి వచ్చాం
అన్నారిద్దరూ ఒక్కసారే.



చేశాడు" చెప్పాడు సీతాపతి.

"రావణి తరచు సినిమాలకు, ఆసుపత్రులకు వెడుతూ ఉంటుందేమో" చటుక్కున అన్నాడాయన.

"నాకు తెలియదు. అయినా ఆశ్చర్యపోనక్కర లేదు. ఆవిడ ఫ్రెండ్సు హైక్లాసు సొసైటీ వాళ్ళు. రావణికి మొగుడి పర్మిషను, గ్రీనుకార్డు ఉంది... అయినా రఘురాంకి లేనిది నాకు ఎందుకు!"

"మీ అమ్మగారి గొలుసు పోయిందని, బీరువలో ఆవిడ చీరలు. "జాకెట్లు మాయమయ్యేవని తరచు వింటున్నా" సుబ్బరామయ్య అన్నాడు.

"మీకెవరు చెప్పేది."

"మీ అమ్మగారు మా ఆవిడతో చెబుతూ ఉండేది."

"నాకు తెలుసు. నిజం అవచ్చు" చెప్పాడు సీతాపతి.

"మీదగ్గర అమ్మానాన్న ఎప్పుడూ ఉండలేదా..." ఏదో గుర్తుకు తెచ్చుకున్నట్లుగా అడిగాడు సుబ్బరామయ్య.

సీతాపతికి నవ్వొచ్చింది "నాన్న తెనాలిలో పనిచేస్తుంటే, ఇక్కడికి ట్రాన్స్ఫరు చేయించుకోమని సలహా ఇచ్చింది నేను. అప్పట్లో తమ్ముళ్ళు, చెల్లెళ్లు చిన్నవాళ్లు. వారినందరిని నేను చూస్తుంటే, నాన్న క్యాంపుల్లో తిరిగేవాడు. వ్యవహారాలు మాత్రం మిగిలినవారు నడిపేవారు. ఫలితంగా వారందరూ డబ్బు వెనకేసుకున్నారు, నేను అప్పుల్లో మునిగిపోయాను. అయితే ఓ గొప్ప అనుభవం మాత్రం తెలుసుకున్నాను..." అని ఆగిపోయాడు తను.

"ఏమిటది..."

"ఎవరికివారు బతకడంలోనే జీవితం తెలుస్తుంది. ఎదుటివారిని పట్టించుకుని, వారి బాగోగులు ఆలోచించేవారికి చీవాట్లు, అక్షింతలు మాత్రమే... ఎవరినీ చేరదీయగూడదు...చుట్టూ కూడదు. వారు ఏ స్థాయి, హోదాలోని వారైనా!" సీతాపతి కళ్లు చెమరుస్తున్నాయి.

"ఎందుకు బాధపడతారు... మీ మంచితనం, వూరికేపోదు..."

"దాదాపు పన్నెండేళ్లు మేమంతా కలిసివున్నాం. రావణి రాకతో అంతా మారిపోయింది.




డాడీ... డాడీ... సినిమా కి తీసుకెళ్ళవూ? అడిగాడు బాబీ తండ్రి సుబ్బారావుని.

ఎందుకురా మనింట్లో టి.వి ఉందిగా అందులో రోజుకి ఎనిమిదిసినిమాలు వస్తున్నాయి కదా...

హా ...వస్తున్నాయిలే. డబ్బా. చెత్త పాత డొక్కు ...కొత్తసినిమా ఒక్కటి కూడా వేయడం లేదు.అరిచాడు బాబీ...

పి.గిరిధర్ మల్లికార్జుననగర్

అమ్మా, నాన్న అని నేను పాకులాడటమేగాని, నాకేవిధంగానూ వాళ్లు సాయపడలేదు. రావణి మేడమీదనుంచి అమ్మను కిందకు తోసేసినా, నూకలున్నాయి కాబట్టి కొంతకాలం బతికింది. చేతిమీద వాతపెట్టినా గుండెల్లో దాచుకుంది ఇల్లాలు. మందులో నీళ్లుఇచ్చినా నోరు విప్పలేదు అమ్మ... ఈ విషయాలు ఎవరికి చెప్పలదు అమ్మ... ఎందుకు నమ్ముతారు... అత్తల బాధించేవారని, బాగా ముద్రపడిపోయిన సమాజం ఇది. కాబట్టి నోరు మూసుకుని బతికింది అమ్మ. ఇలా చెప్పాలంటే ఎంతో ఉంది..." సుబ్బరామయ్య ఆలోచనలో పడ్డాడు.

"అమ్మ పోయాక ఆ ఇంటి పరిస్థితులే మారిపోయాయి. రావణి నోటికి, చేతలకూ అడ్డూ ఆపూ లేకపోతోంది. అయినా ఆవిడగురించి ఎంతతక్కువ మాట్లాడితే నాకు అంతక్షేమం...ఆరోగ్యం" సీతాపతి నొచ్చుకుంటూ చెబుతున్నాడు.

"ఏమైనా మీరా విషయంలో నాన్నగారిని పట్టించుకోకుండా ఉండడం బాగోలేదు" నిశ్చయంగా అన్నాడు సుబ్బరామయ్య.

సీతాపతికి కోపం వచ్చింది "అక్కడ జరుగుతున్న ప్రతివిషయం—నేను అక్కడికి వెళ్లకపోయినా నాకుతెలుసు. ఆ విషయాల్లోనే—నన్ను, నాన్నని తండ్రిని వదిలేశారు. దగ్గరున్నా వదులు...నీమీ చెప్పాడు...నాన్నని నా దగ్గరుంటే మనం చెబితే అక్కడే డాక్టర్లున్నట్లు, వారికి తన ఆరోగ్యం గురించి తెలిసి చికిత్స చేస్తారని, మనవలని—మనవరాళ్లని వదిలి రాలేనని చెబుతాడాయన. నా దగ్గరకు రాకపోతే. ఆ తప్పు నాదెలా అవుతుంది..." అనేశాడు.

"వాళ్లింట్లో అద్దెకూడా వారి సామానులు కొన్ని పోయాయని వెంటనే ఖాళీ చేసేశారుట కదా... మా నాన్నగారి డబ్బు పోతుండేదికదా... ఆ మాటకొస్తే, ఇంటికొచ్చేవారు ఎంతోకొంత డబ్బు పోగొట్టుకుంటారుట కదా... ఎవరు తీస్తుంటారు..." అడిగేడాయన.

"రెండు సందర్భాల్లో నావీ మూడొందలు పోయాయి... బ్యాగుల్లో పెట్టి అలా వీధిలోకెళ్లి తిరిగి ఇంట్లో కొచ్చేసరికి మాయం అవుతోంది డబ్బు... ప్రశ్నించడం వల్ల ప్రయోజనం లేదు. అందుకే నోటికి తాళం వేసుకోడం ఉత్తమం... నీటిమీద రాయి విసిరితే మన ఒళ్లే తడుస్తుంది..." ఆవేశంగా చెబుతున్నాడు సీతాపతి.

"ఓసారి వెళ్లి చూసిరండి మీరు... ఇప్పుడాయన సొంతఇంటిలో ఉండటంలేదు... పక్క కాలనీలో ఓ రూము అద్దెకు తీసుకుని ఉంటున్నాడు..." అన్నాడు సుబ్బరామయ్య లేస్తూ.

షాక్ తిన్నాడు సీతాపతి.

"ఇదిగో అడ్రెస్సు" అంటూ ఓ కాగితం ఇచ్చి వెళ్లిపోయాడాయన.

* **

ఆ రాత్రి సీతాపతికి నిద్రపట్టలేదు. తనకిప్పటికీ అప్పుడు జరిగిన రెండు సంఘటనలు గుర్తున్నాయి. తాను బతికున్నంతవరకూ అవి గుర్తొస్తుంటాయి. రఘురాం రావణి ఆరోజు తనని దారుణంగా, అమానుషంగా, రాక్షసంగా అవమానపరచి ఇంటినుంచి గెంటేశారు. రావణి చాలా పకడ్బందీగా, వ్యూహరచన చేసి తనదారికి అడ్డుతగులుతున్న వారినందరినీ తొలగించే కార్యక్రమంలో విజయం సాధించిందనే చెప్పాలి. చేతికి పడి అంటకుండా, మూడోకంటికి అనుమానం కలగకుండా తెలివిగా పైలోకానికి పంపేసింది అమ్మని. "చూశావా సీతాపతీ...రావణి ఏంచేసిందో... దీపావళినాడు ప్రమిదలు వెలిగిస్తూ, నావెనుక ప్రమిద వెలిగిస్తున్నట్లుగా దీపం వెలిగించి తప్పుకుంది. క్షణాల్లో చీరకొంగు అంటుకుని వళ్లంతా మంటలు వ్యాపించాయి. తెలివివచ్చాక చూసేసరికి నేను ఆసుపత్రిలో ఉన్నాను" అంటూ తల్లి ఏడుస్తూ చెప్పింది కొడుకుతో. అయిదురోజులు మృత్యువుతో పోరాడి ఓడిపోయింది ఆ ఇల్లాలు.

రెండో సంఘటన, ఎనిమిదినెలల క్రితమే జరి

అతను దొంగతనాలు చేస్తుంటాడు ఈ వాక్యాన్ని భవిష్యత్ కాలంలోకి మార్చి చెప్పరా శ్రీరామ్ అన్నారు తెలుగు మాస్టారు క్లాసులో.

'అతను జైలుకువెళ్తాడు" చెప్పాడు శ్రీరామ్.

ఉమ
సికింద్రాబాద్

